



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 17-2-2022 www.prajajyothinews.com పేజీలు : 10


- ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజావాణికి అధికారులు దూరం
- మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా బాధ్యతలు మోస్తూనే
- నల్లగొండ సమగ్రాభివృద్ధి కోసం కృషి
- జిల్లా ప్రజల కోసం ఎల్లవేళల నా గుమ్మం తెరిచే ఉంటుంది
- ఆర్ఆర్ఆర్‌తో మారానున్న హైదరాబాదు రూపురేఖలు
- రెండు సంవత్సరాల లోపే శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి
- పూర్తయిన టన్నులు బోరింగ్ మిషన్ 840 మీటర్ల సొరంగం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ప్రజా సమస్యలను తీర్చినప్పుడు కలిగే

# సంతృప్తి మరెందులోనూ రాదు

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
మంత్రిగా ఎంత బిజీగా ఉన్నప్పటికి నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో వచ్చిన ఆయన శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఆర్థిక ఇబ్బందులతో కాలేజీ ఫీజులు కట్టలేక, ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చిన అభ్యర్ధనలను మానవత్వంతో పరిష్కరించి.. వారి మోముల్లో సంతోషం నింపారు. రాష్ట్ర కెబినేట్ మంత్రిగా రాష్ట్రవ్యాప్త బాధ్యతలతో ఈ మధ్య ప్రజావాణి కార్యక్రమం కొంత ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమానికి అధికారులను ఎవరిని పిలవలేదని పేర్కొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టు నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు( ఆర్ ఆర్ ఆర్ ) నిర్మాణంతో తెలంగాణ రాష్ట్ర ప్రగతి మరో మెట్టు ఎక్కుతుందని ఆయన అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులకు ఉత్తర భాగానికి టెండర్లు పిలిచామని, దక్షిణ భాగానికి సంబంధించి డీపీఆర్ కు టెండర్లు పిలవడం జరిగిందన్న మంత్రి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గతంలో వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం దానికి దగ్గర్లోనే రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్, ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నగరం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు 13 కిలోమీటర్లు పొడవైన పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ కట్టిన తర్వాత హైదరాబాద్ కు మల్టీనేషన్ కంపెనీలు వచ్చాయని పేర్కొన్నారు. బెంగళూరులో ఎయిర్ ఫోర్టు నుంచి ఐటీ కంపెనీలకు వెళ్లాలంటే ట్రాఫిక్ వలన రెండు, మూడు గంటల సమయం పడుతుందని తెలిపిన మంత్రి, హైదరాబాదులో అలాంటి సమస్య తలెత్తకుండా.. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.గత ఎన్నికల ముందు కేసీఆర్ ఔటర్ రింగ్ రోడ్డును కమిషన్ కోసం అమ్ముకున్నాడని విమర్శించారు. రూ.30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు పనులను ప్రారంభించాల్సి ఉన్న నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డుకు నడమ నిర్మిస్తున్న రేడియల్ రోడ్స్ తో తెలంగాణ రూపురేఖలు మారడంతో పాటు హైదరాబాదు ట్రాఫిక్ సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని తెలిపారు.దశాబ్దాల నల్గొండ జిల్లా సాగు, త్రాగునీటి ..


మిగతా 2లో...


## ఆరు పథకాలు అమలు చేయడంలో

# రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### -నూతన అంబులెన్స్ ప్రారంభించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి




**హుజూర్ నగర్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వేపల సింగారం లో తాజా మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి దంపతులు తన తండ్రి అన్నెం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ప్రజా సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను హుజూర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ ఒంటెద్దు నరసింహా రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వేకు ఇతర రాష్ట్రాల్లో ఉండే తెలంగాణ ప్రజలు సైతం స్వచ్ఛందంగా పాల్గొని తమ వివరాలు అందించాలని తెలిపారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగన కార్యక్రమానికి 75 ప్రశ్నలతో ప్రజలను ప్రభుత్వం వేధించడంతో ప్రజలు తమ వివరాలు అందించడానికి ఇష్టపడకపోగా సర్వేకు వచ్చిన అధికారులపై కుక్కలను వదులుతున్నారని ఆరోపించారు. భారతదేశానికి అన్నం పెట్టే రైతన్నలకు ఒక అన్నపూర్ణగా గుర్తింపును బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు అంతేకాకుండా వ్యవసాయానికి ఇతర రంగాలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్ దేని అన్నారు. ఓటర్లు తక్కువ చూపించి సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కులగలను కార్యక్రమం చేపట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఒక రూల్ మోడల్ చూపించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. ఈ నెల 19 నిర్వహించనున్న మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా 5 లక్షలు తన సొంత ఖర్చులతో గ్రామ ప్రజలకు 24 గంటలు అందుబాటుల నుండే విధంగా ఉచిత అంబులెన్ను ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ కొండారెడ్డి దంపతులను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పలు సేవా కార్యక్రమాలు కృషి చేయాలని తెలిపారు. అనంతరం వారిని సేవ పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి నంది రెడ్డి సైదిరెడ్డి సుబ్బిరెడ్డి శ్రీనివాసరెడ్డి బ్రహ్మారెడ్డి హరిలీల రాజమోహన్ రెడ్డి పరశురాం వీరయ్య సుందరయ్య పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఓపెనింగ్ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారికి స్వాగతం పలుకుతున్న జడ్పిటిసి డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి గారు మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య స్థానిక సర్పంచ్ శిరీష కొండారెడ్డి గారు మరియు పలువురు పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను తీర్చినప్పుడు...(మొదటిపేజీ తరువాయి)




సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు శ్రీశైలం టన్నెల్ బేరింగ్ మిషన్ పనులు ప్రారంభమయ్యాయని, అమెరికా నుంచి రాబిన్స్ బోరింగ్ కంపెనీ నుంచి వచ్చే మరో బేరింగ్ మిషన్ మద్రాసు పోర్టు వరకు వచ్చిందని తెలిపారు.రెండు సంవత్సరాల్లో శ్రీశైలం సొరంగం మార్గం పనులను పూర్తి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శ్రీశైలం టన్నెల్, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్,కేటీఆర్ లతో పాటు కొంతమంది కులగణలో పాల్గొనకపోవడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. రాష్ట్ర పౌరులుగా అందరూ సర్వేలో పాల్గొనాలని హితవు పలికారు.


**ఎల్లవేళలా రుణపడి ఉంటా...**

ఐదుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నల్లగొండ నియోజక వర్గ ప్రజలకు తాను ఎల్లవేళల రుణపడి ఉంటానన్న మంత్రి.. ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.నల్లగొండ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని తెలిపారు. అన్ని రంగాలలో నల్లగొండలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఇప్పటికే నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించామని అవన్నీ పూర్తయిన తర్వాత నల్గొండ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా మహేష్ వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంద శ్రావణ్, కొప్పు శ్రవణ్ కుమార్, ఏశ నబోయిన బద్రి, జిల్లా యాదయ్య, జిల్లా చిన్న, పాల్గొన్నారు.



# ప్రజారోగ్యమే పరమావధి

- ఆరోగ్యవంతమైన జీవితం మనిషికి ఆనందం - ఆరోగ్య సేవను మించిన సేవ లేదు
- అత్యంత అదునాతమైన సేవలు అందుబాటులో - ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జె.సురేష్
- సన్ రైస్ హాస్పిటల్ ను ప్రారంభించిన కేంద్రం మంత్రి బండి

కరీంనగర్ :
ప్రజారోగ్యమే పరమావది అని, ఆరోగ్యవంతమైన జీవితం మనిషికి ఆనందం అని పలువురు రాజకీయ నాయకులు, డాక్టర్లు కొనియాడారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఆదర్శనగర్ బోర్డు సమీపంలో 150 పడకలతో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ సన్ రైస్ హాస్పిటల్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ తో కలిసి ఆదివారం ఆసుపత్రిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సన్ రైస్ హాస్పిటల్ ప్రతిష్టాత్మకంగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని కొత్త కోరబడి సృష్టించడంలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో ప్రత్యేక హంగులతో నిర్మించి అత్యుత్తమ సేవ చేయడమే లక్ష్యంగా ఆధునిక పరికరాలతో అత్యవసర సేవలు చేయడానికి ముందుకు వస్తున్న యువ డాక్టర్లకు అభినందనలు తెలిపారు. అత్యవసర సేవలకు హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని అంగులతో నిర్మించడం చాలా సంతోషమని అన్నారు. అత్యాధునికమైన క్యాప్ లాక్ తో పాటు 24 గంటలు వైద్య సేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్ రైస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జె.సురేష్ , డాక్టర్ ఎం ప్రవీణ్ సింగ్, డాక్టర్ కొండపాక కిరణ్, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ దామోదర్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ వంశీధర్, డాక్టర్ రాము, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ భువనేశ్వర్ రావు, డాక్టర్ చెట్టి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన డిఐఈఓ



**నల్గొండ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన క్యాలెండర్ ను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పూర్ణచందర్, జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, జిల్లా కార్యదర్శి ఎస్. హరికృష్ణ, కోశాధికారి చింతపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డికి సంపూర్ణ మద్దతు

**నల్గొండ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**
వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీజే ఎల్ఏ 475) రాష్ట్ర ఉపాధ్యక్షులు పూర్ణ చందర్, జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, జిల్లా కార్యదర్శి ఎస్. హరికృష్ణ, కోశాధికారి చింతపల్లి వెంకటయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో

# మంత్రి కోమటిరెడ్డి పూజలు

**మంత్రికి వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నల్లగొండ పట్టణంలోని 10వ వార్డు నీలగిరి కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన యంత్ర, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పండితులు మంత్రికి వేదాశీర్వచనం ఇచ్చారు.అనంతరం ఆలయం మొత్తం పరిశీలించిన మంత్రి,ఆలయ అభివృద్ధి కోసం అన్నివిధాలుగా అండగా ఉంటానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, వివిధ వార్డులకు చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మండల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

**ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్**



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** ఆత్మకూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని ఆత్మకూరు మండల ఓబీసీ అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి హైస్కూల్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు పనుల కోసం కోటి 70 లక్షలు మంజూరు చేశారని,సిఆర్ఆర్ ద్వారా లింగరాజుపల్లి, మొరిపిరాల గ్రామాలకు5 కోట్ల 50 లక్షలు,ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 80 లక్షలు,ఎంఆర్ఆర్ ద్వారా ఆత్మకూరు నుండి కొరటికల్,ఇప్పళ్ళ,పల్లెపహాడ్ వరకు రోడ్డు పనులకు రెండు కోట్ల యాభై లక్షలు మంజూరు చేశారని, మండలంలోని వివిధ గ్రామాల కమ్యూనిటీ హాళ్ల కోసం కోటి రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని పలు గ్రామాల చెరువులకు గోదావరి జలాలను సమకూర్చి వ్యవసాయ సాగు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వర్షం వ్యక్తం చేశారు.

# 22న భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**హాలియా,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి) :** హాలియా పట్టణంలోని స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు.ఈనెల 19 నుండి 23 వరకు ఐదు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నారు.19న విఘ్నేశ్వర స్వామి పూజ, హనుమత్ మంత్రం 20న జలాధివాసం,21న పంచగావ్యాధి వాసం,ధ్యానాదివాసం22న ఉదయం 6:45 నిమిషాలకు చందనాది వాసం రాత్రి 8:29 గంటలకు కన్యా లగ్న సుముహూర్త సమయాన భక్తాంజనేయ వారి విగ్రహ ప్రతిష్ట చేయనున్నారు.23న ఉదయం 10:22 గంటలకు స్వామివారి నిజరూప దర్శనం, మహా పూర్ణాహుతి,మహా కుంభాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.వీటితోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆంజనేయ స్వామి మాలలు ధరించిన స్వాములను సాయి బృందావని కాలనీవాసులు ఆహ్వానించి రూ 3 లక్షల రూపాయలు గుడి నిర్మాణానికి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ



కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, కాకునూరి నారాయణ గౌడ్,పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త చిట్టిప్రోలు యాదగిరి,వెంకట నారాయణ రెడ్డి, గౌరీ రాజా రమేష్ యాదవ్ వర్కాల సుధాకర్ రెడ్డి,పేలపూడి బాలకృష్ణ, సముద్రాల దామోదర్,వీరమల్ల కృష్ణయ్య,శ్రీనివాస్,సులక వెంకట్రెడ్డి,వల్ల వెంకటరెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,పలువురు ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర మిర్చి పంటకు ఇరువై ఐదు ప్రకటించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు**

మోతె ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి ):మిర్చి పంటకు కనీస మద్దతు ధర ఇరువై ఐదు వేలు వేలు ప్రకటించాలని ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ శాఖసమావేశంలో ఆయన మాట్లాడుతూ.....రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోయిందన్నారు. క్వింటాల్కు రూఇరువై ఐదు వేలు వుండాల్సిన పరిస్థితి నుంచి రూ.పన్నెండు వేలకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు .ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. మరొక రైతు గుండెపోటుతో మరణించారని అన్నారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు . పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేయడం ప్రతి ఏటా జరుగుతున్నదని,కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించిన అమలుకు నోచుకోలేదన్నారు. ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయినిమరోవైపు దిగుబడులు బాగా తగ్గాయనిఎకరాకు 30, 40 క్వింటాళ్ళు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమీకీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు



తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు ఆందోళ వ్యక్తం చేశారు.రైతులకు ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టారని,ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉన్నదని అన్నారు.దీంతో రైతులు ఆందోళనలు చేస్తున్నారని,రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్కు రూ.25 వేలు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేశారు.వ్యవసాయ మార్కెట్లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలని కోరారు. అంతర్జాతీయ మార్కెట్లో మిరపకు మంచి ధర ఉన్నందున వ్యాపారులకు పోటీగా మార్క్ఫెడ్ ద్వారా రూ.25 వేలకు క్వింటాల్ కొనుగోలు చేసినప్పటికీ ఎలాంటి నష్టం రాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గుంట గానిఏసు, సిపిఎం గ్రామ పార్టీ నాయకులు ఎలిగి రెడ్డి వెంకట్ రెడ్డి, భాగ్యమ్మ, పిచ్చయ్య, చారి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయాలి

**తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**




**హాలియా,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి)**
విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. జనవరి 3న స్మార్ట్ జీనియస్ వారు నిర్వహించిన అబాకస్ వేద గణిత గ్లోబల్ పరీక్షలలో హాలియా పట్టణములోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. 28 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డ్స్ కు ఎంపికైనారు.ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఎంపికైన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.గొప్ప విజయాన్ని సాధించి అవార్డులు అందుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి,ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## దురాజ్ పల్లి జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు



కోదాడ టౌన్, ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి): దురాజ్పల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా కోదాడ నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న వాహనాలను జాతీయ రహదారిపై బాలాజీ నగర్ ఫ్లైఓవర్ వద్ద నుంచి ట్రాఫిక్ మళ్లించారు. హైదరాబాదుకు వయా హుజూర్నగర్ మిర్యాలగూడ నల్గొండ ల మీదుగా హైదరాబాదు చేరుకోవాల్సిందిగా వాహనదారులకు పలువురు పోలీసులు సూచించారు. జాతర దృష్ట్యా వాహనదారులు సహకరించాల్సిందిగా కోరారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత



**వలిగొండ,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి న్యూస్):**మండల%శీ%లోని ఆరూర్ లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 23 ఆదివారంరోజున విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్టాప కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఆయన స్వగృహంలో గ్రామస్థులు ఆదివారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి దైవ కార్యక్రమంలో పాల్గొనవలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి,బండారు నరసింహారెడ్డి, తుమ్మల శ్రీనివాస్, చిలకమర్రి కనకాచారి, బండి రవికుమార్, ఆవుల స్వామి, మోదాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులచే సెలవు దినం రోజు ఫైళ్లు మాయం

### ఎంపీడీవో మారినా తీరుమారని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తీరు



**మఠంపల్లి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :**ఆదివారం సెలవు దినం రోజు కూడా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో ప్రవేశించి వాళ్లకు సంబంధించిన ఫైళ్లను తీసుకెళుతున్నారు.మఠంపల్లి మండలంలోని చెన్నై పాలెం మరియు క్రింది తండా ఓట్లకు సంబంధించిన మార్పులు చేర్పుల విషయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ను బదిలీ చేసి నూతన ఎంపీడీవోగా శనివారం జగదీష్ బాధ్యతలు స్వీకరించారు.ఇందులో కీలకంగా వ్యవహరించిన టైపిస్ట్ ఇమ్రాన్ అతని స్నేహితుల ద్వారా ఆదివారం సెలవు దినం రోజు కొన్ని ఫైళ్లను మాయం చేసే పన్నాంగం చేశారు.క్రింది తండా ఓట్ల విషయంలో పాత ఎంపీడీవో అయిన శ్రీనివాసు కు మరియు టైపిస్టు ఇమ్రాన్ కు రేపు కలెక్టర్ కార్యాలయంలో పిలుపుమేరకు ఆ ఫైళ్లను తారుమారు చేసి మళ్లీ ఓట్లు తారుమారు చేసే పన్నాగం చేస్తున్నట్లు కొంతమంది గుసగుసలు చేస్తున్నారు.ఎంపీడీవో మారిన మండల పరిషత్ కార్యాలయం తీరు మారటం లేదు అని ప్రజలు విసుగెత్తిపోతున్నారు.వివరాల్లోకెళితే మండలం ప్రజాబిపరిషత్ కార్యాలయంలో ఆదివారం సెలవు దినం కావటంతో మండల పరిషత్ కార్యాలయం లో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న టైపిస్ట్ ఇమ్రాన్ అతని స్నేహితుల ద్వారా నడిపిస్తున్న అక్రమ ఫైళ్ల మాయ మండల పరిషత్ లోని అధికారులు కనీసం పట్టింపు లేకుండా చూసి చూడనట్టు వదిలేస్తున్నారు.ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలోని ఫైళ్ళ విషయంలో ప్రస్తుత ఎంపీడీవో ని అడగగా రేపు పాత ఎంపీడీవో అయినా శ్రీనివాస్ మరియు టైపిస్ట్ ఇమ్రాన్ కు కలెక్టర్ కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది కావున దానికి సంబంధించిన ఫైలు అని అన్నారు.ఏది ఏమైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టిచారించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో శివ స్వాములు రామేశ్వర యాత్ర




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** మండలంలోని వంకమామిడి గ్రామంలో శివ స్వాములు భక్తి శ్రద్ధలతో జ్యోతిర్ముడి రామేశ్వర యాత్ర కార్యక్రమం శివ స్వాములు సుర్వీ సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి శైలజ దంపతులు అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వాములు యాత్రకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య బొడిగె మల్లేశం ఇరమళ్ళ యాదగిరి సుర్వి మల్లేశం పాలెం వెంకటేష్ శివ స్వాములు రాజమల్లేష్ శివ రాజు దుర్గా బాలు సతీష్ భాస్కర్ సాయి బీమా హేమంత్ శివ శేఖర్ చింటూ సతీష్ శీను సాయి బీమా శివ వినయ్ లక్ష్మణ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్ పేరుతో కాలయాపన

## కేంద్ర బడ్జెట్ కి వ్యతిరేకంగా ఆందోళనలు,నిరసనలు

### లి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**గరిడేపల్లి,ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ పేరుతో కాలయాపన చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా సరైనది కాదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాలకవర్గం రద్దయి సంవత్సరం కాలం దాటిన ఎన్నికలు జరగకపోవడం వల్ల గ్రామాల అభివృద్ధి నిలిచిపోయిందన్నారు.రానున్న వేసవి కాలం గ్రామాలలో నీటి ఎద్దడి నివారణపై ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.అఖిల పక్ష సమావేశం నిర్వహించి రిజర్వేషన్లపై సుదీర్ఘ చర్చ జరిపి ఎన్నికలు నిర్వహించాలన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వల్ల పేద,మధ్య తరగతి ప్రజలపై టాక్స్ రూపంలో వసూలు చేసి కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నరన్నారు.కేంద్ర బడ్జెట్ కి వ్యతిరేకంగా వామ పక్ష పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18,19 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన,నిరసన కార్యక్రమాలకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు,మండల కార్యదర్శి యాకూబ్,మేకనబోయిన శేఖర్,తుమ్మల సైదయ్య, బి.శ్రీనివాస్,జుట్టుకొండా మట్టయ్య,ఎల్లావుల నారాయణ,ఆకుల రవీందర్, పెదపూలు వెంకయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**కోదాడలో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ప్రచారం**

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి**

**మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్**



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయులు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటినీ పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కోదాడ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా జాక్టో సంఘ నాయకులతో కలిసి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు కోరుకుంటున్న సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు, మెరుగైన పి ఆర్ సి ఇప్పించడంతోపాటు మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భర్తీ చేయిస్తానన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఆరేళ్లుగా ఉపాధ్యాయ ఉద్యోగులతో ఉంటూ వారికి మద్దతుగా నిలిచాను అన్నారు. ఈ సమావేశంలో ఎస్ టి యు అధ్యక్షా కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, ఆర్సి రెడ్డి, వెంకటేశ్వర్లు, చందులాల్, భాస్కర్, రూప్లా, ఆదినారాయణ, అంకిరెడ్డి, కాశీం, చంద్రశేఖర్,నరసింహారావు, రామాంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం - నందిరెడ్డి ఇంద్రారెడ్డి



**చింతలపాలెం ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :**యువత చదువుతోపాటు క్రీడలల్లో రాణించాలని నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం పులిచింతల కాలనీ గ్రామంలో నిర్వహించిన నెమలిపురి ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని, అందుకు తమ సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురవయ్య, నెమలిపురి గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గాలకే 'సహకారం'...

## పీఏసీఎస్, డీసీసీబీ చైర్మన్ల పదవీకాలం పొడిగింపు

**-ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ**

**-డీసీఎంఎస్ కు సంబంధించి వెలువడని నిర్ణయం**

**నిడమనూరు,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):** ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాక్స్) పాలకవర్గాల పదవీకాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వెలువడిన ఉత్తర్వులను ఆయా జిల్లాల సహకార శాఖ అధికారులు అందుకొని పీఏసీఎస్ లకు పంపించారు. ఎన్నికల ప్రక్రియకు ఆరు నెలల ముందే కసరత్తు మొదలుపెట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు ఆ ఊసేలేదు. దీంతో ప్రత్యేకాధికారుల పాలనా.. ప్రస్తుతం పాలకవర్గ పదవీకాలాన్ని పొడిగిస్తారా అన్న సందేహాలకు తాజా ఉత్తర్వులతో తెరపడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 107 సొసైటీల పాలకవర్గాలు మరో ఆరు నెలలపాటు కొనసాగనున్నాయి. డీసీసీబీ పాలక వర్గ పదవీకాలాన్ని కూడా పొడిగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే డీసీఎంఎస్ కు సంబంధించి అంశం ఉత్తర్వుల్లో లేకపోవడం గమనార్హం. డీసీసీబీ, డీసీఎంఎస్ పాలకవర్గాలకు మరో పది రోజుల సమయం ఉండటంతో ఈలోగా డీసీఎంఎస్ పాలకవర్గ పదవీ కాలం పొడిగింపు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

**-హర్షాతిరేకాలు..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల పదవీకాలం శనివారంతో ముగిసింది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ (డీసీఎంఎస్) పాలకవర్గాల పదవీకాలం ఈ నెల 20తో పూర్తవుతుంది. ప్రభుత్వం తాజా ర్ణయంతోడీసీసీబీధ్యక్షులు,ఉపాధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు, డీసీఎంఎస్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు పాలకవర్గ సభ్యులు, సహకార సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్ లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.




**-సీఎంకు కృతజ్ఞతలు**

**నిడమనూరు పిఏసిఎస్ చైర్మన్,**

**జిల్లా డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య**

పీఏసీఎస్ పాలకవర్గల కాలపరిమితి మరో ఆరు నెలలు పొడిగించేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది. మా విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను రైతులకు మరింత చేరువ చేసేందుకు సహకార వ్యవస్థను బలోపేతం చేస్తాం.

**గతంలోనూ పొడిగింపు.**


బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనూ 2018 ఫిబ్రవరి 4న పాలకవర్గాల పదవీకాలం ముగియగా ఆరు నెలల చొప్పున రెండుసార్లు పర్సన్ ఇన్చార్జి పదవీకాలాన్ని పొడిగించారు. 2020 ఫిబ్రవరి 15న ఎన్నికలు నిర్వహించారు. అంతకు ముందు కాంగ్రెస్ హయాంలోనూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రెండేళ్లు, టీడీపీ హయాంలో అప్పటి సీఎం చంద్రబాబు మూడేళ్ల పాటు పొడిగించారు. పర్సన్ ఇన్చార్జీను నియమిస్తే కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండడటంతో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పాలక వర్గాల పదవీకాలాన్ని పొడిగించింది.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి



**ఆలేరు, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజారి కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20న తలపెట్టిన చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రధానంగా ఉపయోగపడే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు నెలకు 2500, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు, ఆటో కార్మికులకు 12 వేల రూపాయల గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయని, ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్కౌంటర్లతో పాలన ప్రారంభించారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు చిరబోయిన రాజయ్య, భారత కార్మిక సంఘాల జిల్లా నాయకులు పంజాల మురళి, భూష శ్రీశైలం, పి వై ఎల్ డివిజన్ అధ్యక్షుడు పాకాల నరేష్, మండల నాయకుడు మేకల వెంకటేష్, కుండ్లే బీరయ్య, ఆసర్ల స్వామి, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు చీర బోయిన కొమురయ్య, బుడిగ లక్ష్మయ్య, తలారి వెంకటేష్, జోగు శ్రీను, బుడిగం ఐలయ్య, చీక నరేష్, పిడిఎస్యు జిల్లా నాయకులు ఆర్ ఉదయ్, శివరాత్రి మహేందర్, జుట్టబోయిన నర్సింలు తదితరులున్నారు

# రైతుల సమస్యలు పరిష్కరించాలి




**ఆలేరు ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లు రాజయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో తెడ్డు ఆంజనేయులు, ఉప్పల కొమరయ్య అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని, రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా పూర్తిస్థాయిలో కల్పించి వారికి రుణమాఫీ చేసి, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమాల చెరువును, నవ పేట చెరువును రిజర్వాయర్ గా మార్చి గుండాల ప్రాంతానికి తాగునీరు, సాగునీరు అందించాలని, రైతందానికి ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలు గడుస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలాలు, వృద్ధాప్యంలో ఉన్న రైతులకు పెన్షన్ మంజూరు చేయాలని, విద్యా వైద్యం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కొల్లూరు గ్రామంలో గత ప్రభుత్వాలు పేద రైతులకు ఇచ్చిన లావణ్య పట్టా భూములకు పట్టాలు అందజేసి, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, కౌలు రైతులకు 12 వేల రూపాయలు అందించాలని, రైతులు పండించిన పంటలను ఐకెపి సెంటర్ ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నూతన కమిటీ సభ్యులుగా ధార ఉదయ, నిర్మల, తెడ్డు అరుణ, వీరబోయిన స్వామి, మోతే భవాని, పార్వతి, సంపతి, నరసమ్మ, తెలంగాణ రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి

# ఘనంగా సన్మానం



**అధ్యక్షుడు ముట్కూరి అశోక్ గౌడ్ ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు**

ఆలేరు ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఉట్కూరి అశోక్ గౌడ్ కు ఆలేరు మండల, పట్టణ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ గౌడ్ కు శాలువాతో సత్కరించి చత్రపతి శివాజీ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయిలీ సందీప్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి తదితరులున్నారు.